## లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ విడుదల వాయిదా




తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు ప్రదీప్ రంగనాథన్. గతేడాది లవ్‌టుడే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ యాక్టర్ ఇప్పటికే డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో మంచి హిట్స్ ఖాతాలో వేసుకున్నాడు. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న చిత్రం లవ్ ఇన్సురెన్స్ కంపెనీ. ఈ సినిమాకు నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నాడు.ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ చిత్రాన్ని డిసెంబర్ 18న విడుదల చేయాలనుకున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా రిలీజ్ వాయిదా పడ్డది. మూవీ త్వరలోనే విడుదల కానుందని యూఎస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అధికారికంగా ప్రకటించింది. అయితే కొత్త తేదీ ఎప్పుడనేది మాత్రం చెప్పలేదు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజా టాక్ ప్రకారం ఈ మూవీని వాలెంటైన్ వీక్‌లో వచ్చే ఫిబ్రవరిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార నిర్మిస్తుంది. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, కృతి శెట్టి, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌లో భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుందని హింట్ ఇచ్చారు విఘ్నేశ్ శివన్ టీం.

## ఫీమేల్ సెంట్రిక్ రోల్‌లో భాగ్యశ్రీ



మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్‌పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ స్టబెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్‌కు చెందిన ఈ భామ హిందీ ప్రాజెక్టులు యారియాన్, చందూ చాంపియన్‌లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది. మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్‌ను చూపించడం ఖాయమైనట్టేనని ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది ఆసక్తికరం గా మారింది.



# పల్లె పోరులో కారు జోరు

- మండలంలో ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు
- బిఆర్ఎస్ 08, కాంగ్రెస్ 07, బిజెపి 01, స్వతంత్ర 01
- మండలంలో ఒక్క సీటు దక్కించుకొని సిపిఐ

**పల్లె పోరులో కారు జోరు చూపించింది. చిగురు మామిడి మండలంలో ఆదివారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 08, కాంగ్రెస్ 07, బిజెపి 01, స్వతంత్ర 01, సర్పంచ్ అభ్యర్థులు గెలుపొం దారు.**





కరీంనగర్/చిగురుమామిడి/డిసెంబర్ 15 (అక్షరం న్యూస్)

పల్లె పోరులో కారు జోరు చూపించింది. చిగురు మామిడి మండలంలో ఆదివారం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 08, కాంగ్రెస్ 07, బిజెపి 01, స్వతంత్ర 01, సర్పంచ్ అభ్యర్థులు గెలుపొం దారు. చిగురు మామిడి సర్పంచ్ అభ్యర్థి ఆకవరం భవాని (బిఆర్ఎస్), సుందరగిరి జంగా శిరీష (బిఆర్ఎస్), చిన్న ముల్కనూర్, సాంబారి భారతమ్మ (బిఆర్ఎస్), గాగి రెడ్డి పల్లె, సన్నీల కవిత (బిఆర్ఎస్), రామంచ,వంటకాల కిషన్ రెడ్డి (బిఆర్ఎస్), పీచుపల్లి, సత్యనారాయణ రెడ్డి (బిఆర్ఎస్), ముది మాణిక్యం, బోయిని రమేష్ (బిఆర్ఎస్), బొమ్మన పెల్లి, కొంకట మౌనిక (బిఆర్ఎస్), ఇందుర్తి, చింతపూల నరేందర్ (కాంగ్రెస్), ఓ గులాపూర్ గడ్డం రమ (కాంగ్రెస్), లంబాడి పల్లె,కాటం సంపత్ రెడ్డి (కాంగ్రెస్), కొండాపూర్,మార్క రాజ్ కుమార్(కాంగ్రెస్), సీతారాంపూర్, గోగురి లక్ష్మి (కాంగ్రెస్), నవాబు పేట, గుల్ల రజిత (కాంగ్రెస్), ఉల్లం పల్లి, అంబాల శంకర్ (కాంగ్రెస్), గునుకుల పల్లె,గునుకుల మధుసూదన్ రెడ్డి (బిజెపి), రేకొండ ,అల్లెపు సంపత్ (స్వతంత్ర) అభ్యర్థులు గెలుపొందారు. మండలంలో సిపిఐ అభ్యర్థులు ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది.

మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, ఎస్సై సాయి కృష్ణ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నడుమ, ప్రశాంతంగా మండలంలో ఎన్నికలు ముగిసాయి.

## 552 కోట్లు వసూలు చేసిన దురంధర్

కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది బాలీవుడ్ మూవీ 'ధురంధర్'. డిసెంబరు 5న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.552 కోట్లు వసూలు చేసింది. ఈ విజయంపై హీరో రణ్‌వీర్ సింగ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. 'అదృష్టానికి మంచి అలవాటు ఉంది. సమయానికి తగ్గట్టు అది మారుతూ ఉంటుంది. కానీ, ఓర్పు చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు. తన గత చిత్రాల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలా రాసినట్టు అనిపిస్తోంది. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్'ది ప్రస్తుతానికి నాలుగో స్థానం. 'కాంతార: చాప్టర్ 1' తొలి స్థానంలో, 'ఛావా' ద్వితీయ స్థానంలో, 'సైయారా' తృతీయ స్థానంలో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ సినీ ప్రముఖులనూ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాని మెచ్చిన వారిలో అల్లు అర్జున్ ఒకరు. నిడివి ఎక్కువైనా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని ఈ సినిమా మూడున్నర గంటలతో మరోసారి రుజువైంది. హీరో రణ్‌వీర్‌తోపాటు కీలక పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాకు ఈ సినిమాతో మరింత పేరొచ్చింది. ఈ సినిమాలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నటించిన మాధవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధురంధర్' ట్రైలర్‌లాంటిదని, అసలు సినిమా 'ధురంధర్ 2' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచారు. సీక్వెల్‌లో రణ్‌వీర్ నటన మరో స్థాయిలో ఉంటుందన్నారు. పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో తన పాత్రకు స్కోప్ ఎక్కువ అని మాధవన్ తెలిపారు. 2026 మార్చి 19న 'ధురంధర్ 2' విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

## బాలీవుడ్ వైపు కాంతారా..కాంత చూపు

కాంతార చాప్టర్ 1 సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ఇప్పుడు కొత్త దిశగా అడుగులు వేస్తోంది. కాంతార చాప్టర్ 1 చిత్రంలో యువరాణి కనకవతి అనే ప్రతినాయిక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రుక్మిణి, తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా హిట్ ఇచ్చిన ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నట్లు వెల్లడించింది.తెలుగు, కన్నడ చిత్రసీమలకు ఇప్పటికే పరిచయమైన ఈ బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. అదే సమయంలో తమిళ చిత్రాల్లోనూ క్రేజీ ఆఫర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్‌పై తన ఆసక్తిని బహిరంగంగానే వ్యక్తం చేసిన రుక్మిణి, హిందీ భాషతో తనకున్న అనుబంధమే అక్కడ నటించాలనే తపనకు కారణమని చెప్పింది.

హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'హిందీ నాకు చిన్నప్పటి నుంచే పరిచయం ఉన్న భాష. మా కుటుంబానికి సైనిక నేపథ్యం ఉండటంతో, వివిధ కంటోన్మెంట్ల మధ్య అనుసంధాన భాషగా హిందీ ఉండేది. అందుకే ఆ భాషపై నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పటివరకు హిందీలో నటించే అవకాశం రాలేదు. కానీ, ఆ భాషలో నా ప్రతిభను నిరూపించుకోవాలని చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేవుడి దయతో త్వరలోనే ఆ ప్రయాణం ప్రారంభమవు తుందని ఆశిస్తున్నాను' అని తెలిపింది. రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన కాంతార చాప్టర్ 1 విడుదలై సంచలన విజయం సాధించగా, ఇందులో రుక్మిణి వసంత్ ప్రతినాయిక పాత్రలో కనిపించి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఆమె అందచందాలు, నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రస్తుతం ఈ సినిమా విజయం ఇచ్చిన ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నానని చెప్పిన రుక్మిణి, త్వరలో కాంతార టీమ్ అంతా కలిసి విజయోత్సవాన్ని జరుపుకుంటామని వెల్లడించింది. ఉత్తరాఖండ్, రాజస్థాన్, జార్ఖండ్ సహా దేశం నలుమూలల నుంచి వస్తున్న స్పందనలు తనను ఎంతో ఉత్సాహపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాలీవుడ్ ఎంట్రీతో పాటు దక్షిణాది భాషల్లోనూ రుక్మిణి వసంత్ కెరీర్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.





# సూర్య, గిల్ చెలరేగుతారు.. నాది గ్యారంటీ



**విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ**

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ అండగా నిలిచాడు. ఈ ఇద్దరూ ప్రపంచకప్‌లో చెలరేగుతారని, తనది గ్యారంటీ అని చెప్పుకొచ్చాడు. సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి మూడు మ్యాచ్‌ల్లో సూర్య, గిల్ దారుణంగా విఫలమయ్యారు. సూర్య వరుసగా 12 (11), 5 (4), 12 (11) పరుగులు చేస్తే.. శుభ్‌మన్ గిల్, 4, 0, 28 పరుగులే చేసి నిరాశపర్చాడు. ఈ ఏడాది సూర్య 213 పరుగులు చేయగా.. శుభ్‌మన్ గిల్ 293 పరుగులే చేశాడు. టీ20 ప్రపంచకప్ ముందు ఈ ఇద్దరూ స్టార్ ఆటగాళ్ల పేలవ ఫామ్ ఆందోళనకు గురి చేస్తోంది. ఈ క్రమంలోనే ఈ ఇద్దరిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తుది జట్టులో నుంచి తప్పించాలనే డిమాండ్ కూడా వ్యక్తమవుతోంది. సౌతాఫ్రికాతో మూడో టీ20 విజయానంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న అభిషేక్ శర్మ.. తమ కెప్టెన్, వైస్ కెప్టెన్‌కు అండగా నిలిచాడు. 'టీ20 ప్రపంచకప్‌లో సూర్య, శుభ్‌మన్ గిల్.. భారత్‌ను గెలిపిస్తారు. ఇందుకు నాది గ్యారెంటీ. ప్రపంచకప్‌కు ముందు కూడా కీలక ఇన్నింగ్స్ ఆడతారు. శుభ్‌మన్‌తో చాలా కాలంగా కలిసి ఆడుతున్నాను. అతను ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించగలడు. గిల్ గురించి నాకు బాగా తెలుసు. అతనిపై నాకు పూర్తి నమ్మకం ఉంది. త్వరలో అందరికీ అతనిపై నమ్మకం కలుగుతోంది. సూర్య కూడా పరుగులు చేస్తాడు.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు. మరోవైపు తన ఫేలవ బ్యాటింగ్‌పై స్పందించిన సూర్య.. తాను ఫామ్‌లోనే ఉన్నానని స్పష్టం చేశాడు. 'ఫామ్‌లో లేను అనే మాటను నేను అంగీకరించను.

నెట్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నా. పరుగులు ఎప్పుడు రావాలో అప్పుడు కచ్చితంగా వస్తాయి.'అని తెలిపాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 117 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్(46 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు. మిగతా బ్యాటర్లలో డోనవన్ ఫెర్రెయిరా(15 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 20), అన్రిచ్ నోర్జ్(12) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/25), హర్షిత్ రాణా(2/34), వరుణ్ చక్రవర్తి(2/11), కుల్దీప్ యాదవ్(2/12) రెండేసి వికెట్లతో సత్తా చాటగా.. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబేలకు చెరో వికెట్ దక్కింది. అనంతరం భారత్ 15.5 ఓవర్లలో 3 వికెట్లకు 120 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. అభిషేక్ శర్మ(18 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 35) తన జోరు కొనసాగించగా.. శుభ్‌మన్ గిల్(28 బంతుల్లో 5 ఫోర్లతో 28), సూర్యకుమార్ యాదవ్(11 బంతుల్లో 2 ఫోర్లతో 12) మరోసారి తడబడ్డారు. తిలక్ వర్మ(34 బంతుల్లో 3 ఫోర్లతో 26 నాటౌట్), శివమ్ దూబే(4 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 10 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశారు.

# చరిత్ర సృష్టించిన టీమిండియా

భారత స్క్వాష్ మిక్స్‌డ్ టీమ్ చరిత్ర సృష్టించింది. తొలి ప్రపంచకప్ టైటిల్‌ను ముద్దాడింది. ఆదివారం చెన్నై వేదికగా జరిగిన ఫైనల్లో భారత్ 3-0తో టాప్ సీడ్ హాంకాంగ్‌ను ఓడించి విశ్వవిజేతగా నిలిచింది. స్క్వాష్ ప్రపంచకప్ గెలిచిన తొలి ఆసియా జట్టుగా చరిత్రకెక్కింది. 2023లో కాంస్యం నెగ్గిన తర్వాత స్క్వాష్ క్రీడలో టీమిండియాకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. టోర్నీ మొత్తం ఆధిపత్యం ప్రదర్శించిన భారత జట్టు ఓటమెరుగని జట్టుగా ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, ఈజిప్ట తర్వాత ఈ టైటిల్ నెగ్గిన జట్టుగా టీమిండియా నిలిచింది. ఫైనల్లో సీనియర్ ప్లేయర్ జోష్న చినప్ప, అభయ్ సింగ్, 17 ఏళ్ల సెన్సేషన్ అనాహత్ సింగ్ కళ్లు చెదిరే ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఫైనల్లో ముందుగా పురుషుల సింగిల్స్ మ్యాచ్ జరగ్గా అభయ్ సింగ్ 3-0 (7-1, 7-4, 7-4)తో హాంగ్ కాంగ్ అలెక్స్ లౌను ఓడించాడు. వరుసగా మూడు సెట్లను కైవసం చేసుకున్నాడు. ఆ తర్వాత జరిగిన మహిళల సింగిల్స్ 1లో 17 ఏళ్ల అనహత్ సింగ్ 3-0 (7-2, 7-2, 7-5)తేడాతో టొమాటో హోను ఓడించింది. మహిళల సింగిల్స్ రెండో మ్యాచ్‌లో జోష్న చినప్ప 3-1(7-3, 2-7, 7-5, 7-1) తేడాతో తన కంటే మెరుగైన ర్యాంక్ కలిగిన కాయిలీని ఓడించింది. ఈ అద్భుత ప్రదర్శనతోస్వర్ణ పతకాన్ని ఖాయం చేసింది. క్వార్టర్ ఫైనల్స్‌లో దక్షిణాఫ్రికాపై 3-0తో విజయ సాధించిన భారత్.. సెమీ-ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఈజిప్ట్‌ను కూడా 3-0 తేడాతో మట్టికరిపించింది.

# మెస్సీ ప్రతీ అడుగూ కొన్ని వందల కోట్లే..!


లియోనల్ మెస్సీ మన గడ్డ మీద అడుగుపెడుతున్నాడు అంటే ఫుట్ బాల్ అభిమానులంతా అతని ఆటను చూడొచ్చు అని ఆశపడ్డారు. ప్రంపంచంలో అత్యధిక మంది వీక్షించే ఈ గేమ్‌లో గొట్ వస్తున్నాడు అంటే... కళ్ల ముందే మాయచేసే అతని పాదాల మాయాజాలాన్ని ప్రత్యక్షంగా చూడొచ్చని సగటు అభిమాని ఆశపడ్డాడు. హైదరాబాద్‌లో మెస్సీకి.. తెలంగాణ సీఎంకు మ్యాచ్ ఉంటుందని కూడా ప్రచారం చేశారు. కానీ మెస్సీ మన హైదరాబాద్‌లోనే కాదు.. కోల్‌కతా, ముంబైలలో ఎక్కడా మ్యాచ్ ఆడలేదు. ఫుట్‌బాల్ అంటే పిచ్చి ఉన్న కోల్‌కతా ప్రేక్షకులైతే.. మైదానాన్ని ధ్వంసం చేసి పడేశారు. జనాలు అంత అశపడుతున్నా.. మెస్సీ ఎందుకు కాలు కదపలేదు. హైదరాబాద్‌లో అయినా కోల్‌కతానే కాదు.. ఇంకెక్కడా మెస్సీ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లు ఆడడు. దీనికి కారణం ఈగో కాదు ..దీనికి అనేక ఆర్థిక లావాదేవిలు, స్పోర్ట్స్ మేనెజ్‌మెంట్, రిస్క్ అసెస్‌మెంట్, ఇన్సూరెన్స్ ఇలా చాలా కారణాలున్నాయి. మెస్సీ అనే వ్యక్తి కేవలం ఓ ఫుట్ బాలర్





కాదు. అతను వేల కోట్ల రూపాయల అసెట్. అతని ప్రతీ అడుగూ కొన్ని వందల కోట్లతో ముడిపడి ఉంటుంది. అతను మాట్లాడినా.. కాలు కదిపినా లేదా కదపకపోయినా.. చాలా "లెక్కలు" ఉంటాయి. ఖాళీగానే ఉన్నాడు కదా.. ట్రాక్ ప్యాంట్ ఎందుకు.. ? షార్ట్స్ వేసుకుని వచ్చేయొచ్చుగా అన్నట్లు ఉండదు. అవును.. .మీరు చదివింది నిజమే.. మెస్సీ పాదాల విలువ 1 బిలియన్ డాలర్.. అక్షరాలా 9వేల కోట్లు. అందులో ఎడమపాదానికే 7వేల కోట్ల ఇన్సూరెన్స్ ఉందని అంచనా. మెస్సీ కాళ్లు సాధారణ కాళ్లు కావు. అంతర్జాతీయ స్పోర్ట్స్ ఇన్సూరెన్స్ అంచనాల ప్రకారం, అతని కెరీర్‌లో వివిధ దశల్లో మెస్సీ కాళ్లకు సుమారు 700 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు ఇన్సూరెన్స్ ఉందని అంచనా. ఈ సంఖ్యలు అధికారికంగా బయటకు రావు. కానీ విలువ ఎంత భారీదో చెప్పడానికి ఇవే చాలు. అవును.. .మీరు చదివింది నిజమే.. మెస్సీ పాదాల విలువ 1 బిలియన్ డాలర్.. అక్షరాలా 9వేల కోట్లు. అందులో ఎడమపాదానికే 7వేల కోట్ల ఇన్సూరెన్స్ ఉందని అంచనా. మెస్సీ కాళ్లు సాధారణ కాళ్లు కావు. అంతర్జాతీయ స్పోర్ట్స్ ఇన్సూరెన్స్ అంచనాల ప్రకారం, అతని కెరీర్‌లో వివిధ దశల్లో మెస్సీ కాళ్లకు సుమారు 700 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు ఇన్సూరెన్స్ ఉందని అంచనా. ఈ సంఖ్యలు అధికారికంగా బయటకు రావు. కానీ విలువ ఎంత భారీదో చెప్పడానికి ఇవే చాలు. ఇన్సూరెన్స్ ఉందికదా.. ఇక ఆడటానికి ఏమైంది అనుకోవచ్చు. ఈ బీమా అనేది అధికారిక మ్యాచ్‌లు, యూరో లీగ్ వంటి పెద్ద వాటికే కవర్ అవుతుంది. దేశాల మధ్య పోటీలు, ప్రతిష్టాత్మక లీగ్‌మ్యాచ్‌లకు ..వాటి ప్రాక్టీస్ సెషన్లు క్లబ్ అనుమతించిన ట్రైనింగ్ సెషన్లువంటి వాటికి మాత్రమే ఇవి వర్తిస్తాయి. అయితే ఎగ్జిబిషన్, చారిటీ, ప్రమోషనల్ మ్యాచ్‌లు మాత్రం ఈ పరిధిలోకి ఆటోమేటిగ్‌గా వచ్చేయవు. ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను కవర్ చేయాలంటే క్లబ్, మెడికల్ టీమ్, ఇన్సూరెన్స్ కంపెనీమూడు కలిసి ప్రత్యేక అనుమతి ఇవ్వాలి. అదనంగా కోట్లలో ప్రీమియం చెల్లించాలి. అంతా చేసినా రిస్క్ మాత్రం అలాగే ఉంటుంది. ఇలాంటి మ్యాచ్‌లతో గాయం అయితే కేరీర్ మొత్తం ఆగిపోతుంది. అది మెస్సీ ఒక్కడికే ఇబ్బంది కాదు. కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారా సామ్రాజ్యం దెబ్బతింటుంది. అందుకే పెద్దగా ప్రయోజనం లేని ఎగ్జిబిషన్ చారిటీ మ్యాచ్‌ల కోసం క్లబ్‌లు మెస్సీ లాంటి ఆటగాడితో రిస్కులు చేయవ్.. కాబట్టి చాలా కఠినంగా ఈ మ్యాచ్‌లకు 'నో' చెబుతారు, మెస్సీ లాంటి ఆటగాడు.. వన్ టైమ్ వండర్ కాదు.. ఈ ఒక్కరోజుకే స్టార్ కాదు. అతనొక లాంగ్‌టర్మ్.. హై రిటర్న్ అసెట్. బిజినెస్ పరిభాషలో అతనొక ఆస్తి.. అతనే ఓ ఆర్థిక వ్యవస్థ. కాబట్టి అలాంటి వ్యవస్థను కాపాడేందుకు అన్ని ప్రయత్నాలూ జరుగుతాయి. ఇదంతా మనం షార్ట్స్ వేసుకుని.. బూట్లు తగిలించుకుని గ్రౌండ్‌లోకి దిగినంత ఈజీ కాదు.

## మెస్సిని కలిసిన జై షా




అర్జెంటినా ఫుట్?బాల్ దిగ్గజం లియొనల్ మెస్సి గోట్ టూర్ ఆఫ్ ఇండియా పర్యటన ముగిసింది. సోమవారం దిల్లీ ఈవెంట్?తో మెస్సి టూర్ కంప్లీట్ అయ్యింది. మూడు రోజులుగా భారత పర్యటనలో ఉన్న మెస్సి సోమవారం దిల్లీలో సందడి చేశాడు. దిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెస్సి పాల్గొన్నాడు. ఈ సందర్భంగా మెస్సిని ఐసీసీ ఛైర్మన్ జై షా, దిల్లీ సీఎం రేఖా గుప్తా, డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీ కలిశారు. మెస్సికి జై షా స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. మెస్సికి భారత క్రికెట్ జట్టు జెర్సీ, బ్యాట్‌ను బహుకరించాడు. అలాగే మరో రెండు నెలల్లో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ మ్యాచ్? టికెట్ ఇచ్చారు. ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్‌లో %ఖూూ%ను ఢీ కొట్టింది. ఫిబ్రవరి 7న వాంఖడే వేదికగా జరిగే ఈ మ్యాచ్‌ను చూసేందుకు రావాలని మెస్సిని జై షా కోరాడు. ఈ మేరకు మ్యాచ్‌కు సంబంధించిన టికెట్‌ను అతడికి అందించాడు. ఇక ఈ ఈవెంట్?లో మెస్సి పిల్లలతో కలిసి కాసేపు ఫుట్‌బాల్ ఆడాడు. అతడిని చూసేందుకు వేలాది ప్రేక్షకులు వచ్చారు. ఈ సందర్భంగా మెస్సి స్టేడియంలోని ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపాడు.


# రిషబ్ పంత్ రికార్డ్ బ్రేక్ అవుతుందా..?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ మినీ వేలం క్రికెట్ అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మినీ వేలం డిసెంబర్ 16వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటలకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుదాబిలో షురూ కానుంది. మొత్తం 10 జట్లు కలిపి రూ. 237.55 కోట్ల పర్స్ అందుబాటులో ఉండగా, సుమారు 350 మంది ఆటగాళ్లు వేలంలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే జట్లలో ఖాళీలు పరిమితంగా ఉండటంతో.. వీరిలో కేవలం 77 మంది ఆటగాళ్లకు మాత్రమే ఒప్పందాలు దక్కే అవకాశం ఉంది. ఈ మినీ వేలంలో బేస్ ధరల విషయంలోనూ ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. అత్యధికంగా 40 మంది ఆటగాళ్లకు రూ. 2 కోట్ల బేస్ ధర ఉండగా, అత్యల్పంగా 227 మంది ఆటగాళ్లకు రూ. 30 లక్షల బేస్ ధర నిర్ణయించారు. సాధారణంగా మినీ వేలంలో జట్లు కొద్దిమంది కీలక ఆటగాళ్లపై భారీ మొత్తాలు వెచ్చిస్తుంటాయి. ఇప్పటివరకు వేలం చరిత్రలో ఆరుగురు ఆటగాళ్లు రూ. 16 కోట్లకు పైగా ధరకు అమ్ముడుపోయారు. గత మెగా వేలంలో రిషబ్ పంత్ రూ. 27 కోట్లకు లక్నో సూపర్ జెయింట్స్ కొనుగోలు చేయడంతో చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. ఈ వేలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్వహిస్తోంది. ఐపీఎల్ తో పాటు ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ను కూడా భారత క్రికెట్ నియంత్రణ మండలినే నిర్వహిస్తుంది. ఈసారి కూడా వేలం నిర్వాహకురాలిగా మల్లికా సాగర్ బాధ్యతలు చేపట్టనుంది. డిసెంబర్ 16న ఒకే రోజు ఈ మినీ వేలం పూర్తవుతుంది. ఐపీఎల్ లో ప్రతి మూడేండ్లకు ఓసారి మెగా వేలం జరుగుతుంది. ఆ సమయంలో జట్లు కేవలం ఆరుగురు ఆటగాళ్లను మాత్రమే నిలుపుకోగలవు. అయితే మెగా వేలాల మధ్యలో, జట్లకు అవసరమైన మార్పులు చేసుకునేందుకు మినీ వేలాలు నిర్వహిస్తారు. 2025 ఐపీఎల్ కోసం ఇప్పటికే మెగా వేలం పూర్తవడంతో, 2026, 2027



సీజన్ల కోసం ఈ మినీ వేలాలు నిర్వహిస్తున్నారు. ఈ వేలాల్లో తక్కువ మంది ఆటగాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తారు. కాబట్టి వీటిని మినీ వేలాలుగా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా 1,390 మంది ఆటగాళ్లు ఈ వేలానికి నమోదు చేసుకున్నప్పటికీ.. జట్ల ఆసక్తిని బట్టి 350 మంది ఆటగాళ్లను మాత్రమే షార్ట్‌లిస్ట్ చేసింది. రేపటి వేలంలో ఈ ఆటగాళ్లకే అవకాశం లభించనుంది. జట్లలో ఖాళీల విషయానికి వస్తే, కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద అత్యధికంగా 13 ఖాళీలు ఉన్నాయి. వారు ఇప్పటివరకు కేవలం 12 మంది ఆటగాళ్లను మాత్రమే నిలుపుకున్నారు. పంజాబ్ కింగ్స్ వద్ద మాత్రం కేవలం నాలుగు ఖాళీలే ఉన్నాయి. ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ వద్ద ఐదు ఖాళీలు ఉన్నాయి. ఒక జట్టులో గరిష్టంగా 25 మంది ఆటగాళ్లు ఉండే అవకాశం ఉంది. పర్స్ పరంగా చూసినట్లయితే.. కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద రూ. 64.30 కోట్లతో అత్యధిక మొత్తం అందుబాటులో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ వద్ద రూ. 43.40 కోట్లు ఉన్నాయి. ముంబై ఇండియన్స్ వద్ద మాత్రం కేవలం రూ. 2.75 కోట్ల పర్స్ మాత్రమే మిగిలి ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు రూ. 21 నుంచి రూ. 26 కోట్ల మధ్య పర్స్ కలిగి ఉన్నాయి. పది జట్లు ఇప్పటివరకు 173 మంది ఆటగాళ్లను నిలుపుకున్నాయి. వీరిలో 45 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. మొత్తం 250 మంది ఆటగాళ్లను జట్లు కలిగి ఉండే అవకాశం ఉంది. అందులో 80 మంది విదేశీయులు ఉండాలి. అంటే ఈ మినీ వేలంలో 77 స్లాట్లు మాత్రమే ఉన్నాయి. వాటిలో 25 విదేశీ ఆటగాళ్లకు, 52 భారతీయ ఆటగాళ్లకు అవకాశం ఉంటుంది. వేలానికి ముందు ట్రేడింగ్ విండోలో ఎనిమిది మంది ఆటగాళ్లు జట్ల మధ్య ఎక్స్ఛేంజ్ అవుతుంటారు. సంజు సామ్సన్ రాజస్థాన్ నుంచి చెన్నైకి, రవీంద్ర జడేజా చెన్నై నుంచి రాజస్థాన్‌కు, మహమ్మద్ షమీ హైదరాబాద్ నుంచి లక్నోకు మారడం ఈ ట్రేడ్లలో ముఖ్యమైనవిగా ఉన్నాయి. మినీ వేలంలో ఆటగాళ్ల నిలుపుదలపై లిమిట్ లేదు. జట్లు కావాలంటే తమ మొత్తం జట్టును నిలుపుకోవచ్చు. బేస్ ధరలు రూ. 30 లక్షల నుంచి రూ. 2 కోట్ల వరకు ఉంటాయి. వేలం అంతర్జాతీయ ఆటగాళ్లతో ప్రారంభమవుతుంది. మొదట బ్యాట్స్‌మెన్, ఆల్‌రౌండర్లు, వికెట్‌కీపర్లు, బౌలర్లు అనే క్రమంలో పేర్లు వస్తాయి. ఆ తర్వాత అన్‌క్యాప్డ్ ఆటగాళ్ల వేలం జరుగుతుంది. చివర్లో యాక్సిలరేటెడ్ రౌండ్ ద్వారా మిగిలిన ఖాళీలను భర్తీ చేస్తారు. మొత్తానికి.. 19వ సీజన్ మినీ వేలం జట్ల వ్యూహాలు, యువ ఆటగాళ్ల భవితవ్యాలు.. అలాగే భారీ బిడ్డింగ్‌లతో మరోసారి క్రికెట్ ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. ఈసారి రిషబ్ పంత్ రికార్డును ఎవరు బ్రేక్ చేస్తారో చూడాల్సిందే.

## అదృష్టం అంటే షెఫాలీదే



గత రెండు నెలల్లో యువ క్రికెటర్ షెఫాలీ వర్మ జీవితంలో జరిగింది నిజంగా ఓ మిరాకిల్ అని చెప్పవచ్చు. మొదట్లో అవకాశం దక్కకపోయినా, అదృష్టం రూపంలో ఆమెకు ఆ ఛాన్స్ లభించింది. ఆ అవకాశాన్ని షెఫాలీ అద్భుతంగా సద్వినియోగం చేసుకున్నారు. దాని ఫలితమే ఇప్పుడు ఐసీసీ కూడా ఆమె ప్రతిభను గుర్తించింది. వరల్డ్ కప్ ఫైనల్‌లో అద్భుత ప్రదర్శన చేసిన షెఫాలీ వర్మ, నవంబర్ నెలకు గాను ఐసీసీ మహిళా ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ఎంపికయ్యారు. మహిళల వన్డే వరల్డ్ కప్ కోసం మొదట్లో ప్రకటించిన భారత జట్టులో షెఫాలీ వర్మకు స్థానం దక్కలేదు. కానీ సెమీఫైనల్‌కు కొద్ది రోజుల ముందు భారత ఓపెనర్ ప్రతికా రావల్ గాయపడటంతో, షెఫాలీకి జట్టులోకి వచ్చే అవకాశం దొరికింది. వరల్డ్ కప్ మధ్యలో టీమిండియాలో చేరిన షెఫాలీ, సెమీఫైనల్‌లో రాణించలేకపోయింది. కానీ ఫైనల్ మ్యాచ్‌లో ఆమె 78 బంతుల్లో 87 పరుగుల ధనాధన్ ఇన్నింగ్స్ ఆడింది. టీమిండియా వరల్డ్ కప్‌ను గెలవడంలో ఈ ఇన్నింగ్స్ కీలక పాత్ర పోషించింది. వరల్డ్ కప్ ఫైనల్‌లో షెఫాలీ వర్మ కేవలం బ్యాటింగ్‌తోనే కాదు, బౌలింగ్‌తో కూడా అదరగొట్టింది. 87 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడే క్రమంలో ఆమె, సీనియర్ ఓపెనర్ స్మృతి మంధానతో కలిసి తొలి వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. బ్యాటింగ్‌కే పరిమితం కాకుండా, షెఫాలీ బౌలింగ్‌లో కూడా తన సత్తా చాటింది. ఫైనల్‌లో ఆమె 7 ఓవర్లు వేసి కేవలం 36 పరుగులు ఇచ్చి రెండు ముఖ్యమైన వికెట్లు పడగొట్టింది. ఈ వికెట్లలో ఒకటి స్టార్ ప్లేయర్ మారిజెన్ కేప్ ది కూడా ఉంది. ఫైనల్ మ్యాచ్‌లో తన అద్భుత ప్రదర్శనపై షెఫాలీ వర్మ స్పందించింది. "ఇది నాకు మొదటి వరల్డ్ కప్. నేను అనుకున్నట్లే ఇది చాలా బాగా జరిగింది. నేను ఎలా ఊహించుకున్నానో, అంతా అలాగే జరిగింది. టీమ్ ఫైనల్ గెలవడానికి నా వంతు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉంది. స్వదేశంలో మన అభిమానుల సమక్షంలో జట్టు తొలిసారిగా వరల్డ్ కప్ గెలవడాన్ని కళ్లారా చూసే అవకాశం నాకు దక్కింది" అని ఆమె సంతోషం వ్యక్తం చేసింది.

## వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రంగంపల్లి లోని వీ-హబ్ నూతన భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-15 అక్షరం న్యూస్‌బీ
వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి నూతన వీ-హబ్ లో సిసి కేమేరాలు, ఏసీ లను త్వరగా ఫిక్స్ చేసి 3 రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేలా వీ-హబ్ భవనాన్ని నిర్మిస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో మహిళలకు చాలా మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతి..

- ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ల పంపిణీ



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 15 అక్షరం న్యూస్‌బీ
అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆర్యవైశ్య యువజన సంఘం పెద్దపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించినట్టు యువజన సంఘం అధ్యక్షులు కాసనగొట్టు వినయ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు అమరణ నిరాహార దీక్ష చేపట్టి అమరజీవిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. దీక్ష చేస్తూనే తెలుగు వారి కోసం అమరుడైన పొట్టి శ్రీరాములు గొప్ప మహనీయులు అని కొనియాడారు. ఆయన మరణంతోనే 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొమురవేల్లి జయరామ్, గౌరిశెట్టి సాయి శివ, తొడుపునూరి రాజేష్, తొడుపునూరి శ్రీనివాస్, నార్ల రాజు, అల్లెంకి అరవింద్, సంకీస సంతోష్, గుండ సాయి వర్మ, ముస్త్యాల భాస్కర్, ఆకాష్ రామ్, గౌరిశెట్టి సంతోష్ పాల్గొన్నారు.

## బీసీ వాదం లేవడంతో అయోమయంలో సర్పంచ్ అభ్యర్థులు



ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 15
(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామంలో ఓపెన్ క్యాటగిరి రిజర్వేషన్ రావడంతో ఒక్కసారిగా బీసీ వాదం ఊపందుకుంది బీసీ వాదం మొదలు కావడంతో ఓసి అభ్యర్థులకు నిద్ర పట్టడం లేదని పలువురు చర్చించుకుంటున్నా అందుకోసమే ఓటర్లకు గాలమేయడం ఓటర్లకు విచ్చలవిడిగా డబ్బులు పంచడం మందు సరఫరా చేయడం విపరీతంగా చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు ఒక బీసీ అభ్యర్థిని ఓడించడం కోసం అనేక ప్రలోభవలకు గురిచేస్తున్నారని ప్రతి ఓటర్ కు బెదిరింపు కాలు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఓటర్లు ఆవ పోతున్నారు ఎంతకాలం ఈ నిర్బంధం కత్తులు నూరుతున్న బీసీలు ఎలాగైనా బీసీ అభ్యర్థులు గెలిపించాలని పట్టుదలతో బీసీలంతా ఏకమవుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు ఏదేమైనా బీసీ వాదం ముందుకు రావడంతో కొంతమందికి నిద్ర పట్టడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

## పరిశుద్ధ్య కార్మికులకు వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 85 మందికి స్వెటర్స్, జాకెట్స్ పంపిణీ






మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 15/అక్షరం న్యూస్ :-
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం స్టేషన్,దన్నసరి, సబ్ స్టేషన్ తండా,విలేజ్ కేసముద్రం, అమీనపురం గ్రామాల పరిశుద్ధ్య కార్మికులకు 85 మందికి వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వెటర్స్ మరియు జాకెట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అందజేసిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ నెంబర్ రావుల మురళి ,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వేం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వేం కృష్ణ భార్గవ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ టి శ్రీనివాస రావు,బండారు దయాకర్,తెరల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు, ఎండీ ఆయుబ్ ఖాన్,వేముల శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,కొండా సురేష్,సమ సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి,బాలు,శ్రీనివాస్,యూత్ జిల్లా కార్యదర్శి తోట అఖిల్,భూక్య అరుణ్,పాల ముకేష్,కాట్రేవుల హరి కృష్ణ, సుధాగాణి శరత్, తదితరులు ఉన్నారు.



## స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత పోలింగ్‌కు ప్రజల సహకారం అవసరం

- పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 15 అక్షరం న్యూస్
మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రూరల్ పరిధిలోని రాఘవాపూర్, అప్పన్నపేట, పెద్ద కల్వల, సుల్తానాబాద్ మండలం, ఎలిగేడు మరియు పోత్కపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పరిశీలించి, పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలతో మాట్లాడి ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు.డీసీపీ మాట్లాడుతూ..... స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని డీసీపీ గారు ప్రజలను కోరారు. పోలింగ్ రోజున తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలి. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ మరియు ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించాలి. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా సాగేందుకు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా చేరడం, గొడవలు చేయడం లేదా ఉద్రిక్తత సృష్టించడం చేయరాదు. ఇతర ఓటర్లను భయపెట్టడం,



ప్రభావితం చేయడం లేదా ఓటు హక్కును అడ్డుకోవడం నేరమని పోలీసులు హెచ్చరించారు. మద్యం సేవించి పోలింగ్ కేంద్రాల వద్దకు రావడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం, వదంతులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ శ్రీ జి. కృష్ణ గారు మరియు పెద్దపల్లి సీఐ శ్రీ ప్రవీణ్ కుమార్ గారు డీసీపీ గారితో కలిసి పాల్గొన్నారు.

### మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు

## పకడ్బందీ ఏర్పాట్లు..... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికలు..
- మూడో విడతలో ఏడు మండలాల పరిధిలో
- 168 జిపిలకు, 1372 వార్డులకు పోలింగ్.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)
జిల్లాలో ఈ నెల 17న నిర్వహించనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాల పరిధిలో ఉన్న 191 గ్రామ పంచాయతీలు, 1742 వార్డులకు మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు గతంలో నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్లు స్వీకరించామని అన్నారు.మూడవ విడతలో ఒక జిపి, 9 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదని, 22 గ్రామ పంచాయతీలు, 361 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 168 గ్రామ పంచాయతీ లకు మొత్తం 485 మంది, 1372 వార్డులకు మొత్తం 3369 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. 2091 బ్యాలెట్ బాక్సులు, 2092 పోలింగ్ అధికారులు, 2637 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు.మూడవ విడతలో 31 లొకేషన్స్ లోని 318 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మూడవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 44 వేల 283 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నారని, ఇందులో లక్షా 18 వేల 900 మంది పురుష, లక్షా 25 వేల 380 మంది మహిళా, 3 గురు ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..

- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులనే ఎన్నుకొని అభివృద్ధికి సహకరించండి..
- పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి రూరల్ డిసెంబరు 15 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలంలోని బొంపల్లి, కనగర్తి, పాలితం, కాసులపల్లి మరియు తుర్కలమద్దికుంట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఆదివారం రోజున పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ తోనే పల్లెల ప్రగతి సాధ్యమవుతుందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి మరింత జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేయవచ్చని, దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వొడిదుడుకులనుఎదుర్కొంటూనే అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెల్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ప్రజా ఉపయోగ పనులను తాము అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు చేయబోయే పనులను వివరించగా వాటన్నిటికీ ఎమ్మెల్యేగా నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. రెండేళ్ల పదవీ కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశానని, గ్రామాల్లో తాను సూచించిన వారిని సర్పంచులుగా గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్థాయిని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం

- పెద్దపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం
- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే ఎన్నుకోండి..



పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 15 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలంలోని నిట్టూరు, పెద్దకల్వల మరియు అప్పన్నపేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించి గడపగడపకు వెళ్తూ బ్యాలెట్ నమూనాను చూపిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చునని దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకేదక్కుతుందన్నారు. పెద్దపల్లి మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను

ఎదుర్కొంటూనే అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు, మానేరు నుండి ఇసుక పంపిణీ సులభతరం, లారీలో ఇసుక తరలింపు నిలిపివేసి భూగర్భజలాల పెంపుకు రైతులకు పరోక్ష సహాయం వంటి ఎన్నో ప్రజా ఉపయోగపనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. బస్సు డిపో ఏర్పాటు పెద్దపల్లి ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన యువ వికాస పబ్లిక్ మీటింగ్ కు వచ్చిన సందర్భంగా పెద్దపల్లి బస్ డిపో ఏర్పాటుకు జీవో ఇచ్చారని తెలిపారు. బస్సు డిపో నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులు ప్రారంభించుకోవడం జరిగింది. 6 నుండి 8 నెలల్లో డిపో పూర్తి చేసి, ఇక్కడి నుండే బస్సులు నడిచే విధంగా ప్రణాళిక చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు, గ్రామ ప్రజలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెనూర్ సర్పంచ్ అభ్యర్థి అశోక్ పటేల్‌ను గెల్పించండి ఎమ్మెల్యే కాంతారావు

మద్నూర్ / డిసెంబర్ 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )



మద్నూర్ మండలం మెనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి జంషెడ్ వార్ అశోక్ పటేల్ కు గెల్పించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. నేను ఎమ్మెల్యే గా గెల్చిన రెండేళ్లలో ప్రధానంగా మీ మెనూర్ గ్రామంలో ప్రత్యకంగా సూసైటిలో ఉన్నటువంటి సిసి రోడ్లకు 55 లక్షలు మంజూరు చేసి నూతన సీసీ రోడ్లు వేసి సూసైటీ కాలనీ వాసులకు రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. మిగిలిన సూసైటిలో 2 రోడ్లను కూడా ఎన్నికల తరువాత అశోక్ పటేల్ ఆధ్వర్యంలో నూతన సీసీ రోడ్లు వేసి కాలనీ వాసుల యొక్క రుణాన్ని తీర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. సూసైటిలో మురికి కాలువలు, ఇంటింటికి నల్ల కలెక్షన్లు కల్పించి నీటి కొరత లేకుండా చేస్తానని తెలిపారు. దళిత వాడాలో మురికి కాలువ కోసం 22 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఆదర్శ పాఠశాలలో వంట గది నిర్మాణం కొరకు 10 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మెనూర్ నుండి అవల్గవ్ గ్రామ శివారు రోడ్డు కొరకు 3,70 లక్షలు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అశోక్ పటేల్ కు భారీ విజయాన్ని అందించాలని కోరారు. అశోక్ పటేల్ సర్పంచ్ అభ్యర్థికి 100 % అర్హుడని తెలిపారు. మంచి స్వభావం, సామజిక సేవకుడు, మంచి గుణం కలిగిన అశోక్ పటేల్ కు సర్పంచ్ గా గెల్పిస్తే మీ మెనూర్ గ్రామానికి ఇంకా 50 ఇందిరమ్మ ఇండ్లు, 50 లక్షలు నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధి కోసం నేను సహాకారం అందిస్తానని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థి అశోక్ పటేల్ మాట్లాడుతూ మెనూర్ గ్రామ సర్పంచ్ గా నన్ను గ్రామ ప్రజలు ఉంగరం కు వేసి విజయాన్ని అందించాలని కోరారు. నేను రాజకీయంలోకి రావడానికి ప్రధానంగా మెనూర్ గ్రామ అభివృద్ధి కోసం, గ్రామ ప్రజలకు 5 ఏండ్లు మంచి పాలన అందించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సర్పంచ్ గెల్చిన తగారువాత గ్రామంలో ప్రధానంగా మురికి కాలువలు, రోడ్ల శుభ్రత, పచ్చదనం పరిశుభ్రత, పై ప్రత్యక శ్రద్ధ వహించి పంచాయతీ ద్వారా సేవాలు అందిస్తానని తెలిపారు. గత పాలకుల కాలంలో ఎవరికి కూడా ఇండ్లు, నూతన రేషన్ కార్డులు రాలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కాంతారావు సహాకారం తో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు అర్హులైన వారికి మంజూరు చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సహాకారం తో మెనూర్ గ్రామానికి అవసరం ఉన్నవారి కోసం 50 ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్ లేని వారికి కొత్త పెన్షన్ ఎమ్మెల్యే సహకారం తో గ్రామ పంచాయతీ ద్వారా నేను సర్పంచ్ గా బాధ్యతగా పనులు నిర్వహించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున తేది 17 న బుధవారం రోజున ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెల్పించి గ్రామాన్ని అందరు కలిసి మెలిసి అందరి సహాకారం తో అభివృద్ధి పర్చుకుందాం అనీ తెలిపారు. ప్యానల్ లోని 10 వార్డు సభ్యులకు కూడా వారి యొక్క గుర్తులపై ఓటు వేసి అందరిని గెల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాయి పటేల్, మెనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జంషెడ్ వార్ అశోక్ పటేల్, పార్టీ మండల అధ్యక్షుడు ధరస్వార్ సాయిలు, మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, జూబ్రే సురేష్, తుకారం గౌడ్, కాంత గౌడ్, సబడే చందర్, కామట్ వార్ సాయి బాబా, షేక్ గుళ్ళు, తురాబ్ ఖాన్, అవినాష్, చందర్ ( కోదండరాం ), కొండా సాయిలు, యం. సాయిలు, అజయ్ టైలర్ , నిసార్, మోసిన్, ఉస్మాన్, అభిద్ షా, కామట్ వార్ లక్ష్మి, తదితర మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## తుంబూరి దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచ్

- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 15/ వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం లో ఆఫీసు ఇంచార్జ్ తుంబురి దయాకర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన పెద్ద మునగాల సర్పంచ్ దేగల మరియమ్మ.వెంకటేశ్వర్లు . ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి నూతన సర్పంచ్ ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛ అందజేసి, శు భాకాంక్షలు తెలిపి గ్రామానికి తమవంతు సాహయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరికపల్లి శ్రీను తుప్పటి నరసింహారావు పరికపల్లి వెంకన్న పిట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని చైర్మన్ గంగారావుకు వినతి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 15 /వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం స్టేజి పినపాక గ్రామ రైతులు యువత రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొనుగోలు విషయంలో బిల్లులు ఆలస్యం చేయొద్దని సోమవారం వైరా మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో 8 లారీలకు సంబంధించిన బిల్లులు రిలీజ్ చేయకపోవడంతో స్టేజి పినపాకపినపాక యూత్ మరియు గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి కృష్ణారావు సూచనతో ఉప సర్పంచ్ గుడిపూడి రణధీర్ ఆధ్వర్యంలో ఏవో దృష్టికి తీసుకు వెళ్లార, వెంటనే స్పందించి మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్ సమస్యను కలెక్టర్ కి తీసుకొని వెళ్లి వెంటనే సమస్యను పుష్కరించారు అని వారు తెలిపారు. సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంగారం మాట్లాడుతూ రైతుల సమస్యలను నిత్యం పరిష్కరిస్తామని రైతులకు ఎక్కడ ఇబ్బంది రాదని రైతు కోసమే ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు

ఈ కార్యక్రమం లో పినపాక గ్రామ రైతులు మరియు పినపాక యూత్ సభ్యులు ఉపసర్పంచ్ గుడిపూడి రణధీర్, తుమ్మలపల్లి లక్ష్మణ్, చల్లగుండ్ల హరి బాబు, చెరుకూరి సతీష్, బోడేపూడి వినయ్ కుమార్, పంతగని పూర్ణచంద్ర, నల్ల సాయి, నిఖిల్, తన్నీరు సాగర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం...

- గెలిపించండి ఓటువాగు బ్రిడ్జి, రోడ్డు నిర్మిస్తాం..
- సర్పంచ్ అభ్యర్థి కటిక సర్పంచ్ అభ్యర్థి కటికి కిరణ్ కుమార్...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ /15 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని మల్లవరం కాంగ్రెస్ పార్టీ గ్రామా సర్పంచ్ అభ్యర్థిగా కటికి కిరణ్ కుమార్ ఉంగరం గుర్తుపై పోటీలో సిద్ధంగా ఉన్నారు, ఈ సందర్భంగా మీడియా మిత్రులతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రధానమైన సమస్య ఊటవాగు బ్రిడ్జి రోడ్డు, బడవ చేను రోడ్డు ప్రధాన సమస్య ఉందని, గ్రామ ప్రజలందరూ కూడా ఓటు వేస్తే కచ్చితంగా సమస్యను తీరుస్తానని, అదేవిధంగా గ్రామంలో ఇంకా పేదవారు ఎవరైతే ఉన్నారో వారికి ఇంద్రమ్మ

### ఇల్లు, మిగిలిన సిసి రోడ్లు ప్రధాన ధ్వయంగా

నేను ఉన్నానని తెలియజేశారు.భవిష్యత్తులో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లే విధంగా సత్తుపల్లి ఎమ్మెల్యే నాయకత్వంలో, మండల అధ్యక్షులు కాపా సుధాకర్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకునే విధంగా పడతానని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బోడెపుడి కాలనీలో వెలగని వీధిలైట్లు సమస్యపై కలెక్టర్కు వినతి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 15/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి అగ్రహారం 8వ వార్డు బోడేపూడి కాలనీలో 55 వీధిలైట్లు కాలిపోయి గత నెల రోజులుగా.. ఆ వీధిలైట్లు వెలగకపోవడంతో.. ఆ సమస్యపై.. కాలనీ వాసులు పెద్దలు వైరా మున్సిపాలిటీ కమిషనర్ గురు లింగం కు వినతి పత్రాన్ని అందజేశారు.. 20వ తారీకు లోపు తప్పనిసరిగా వీధిలైట్లు వెలిగేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు... అనంతరం కలెక్టరేట్లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు... పూర్ణ కంటి రామారావు, కోట నాగేశ్వరరావు, పనితీ సైదులు,కోట వెంకటేశ్వరరావు, గద్దల అనాకర్, నందిగామ మనోహర్, మరకాల కృష్ణ, వరపర్ల సంసోన్, కన్నెగంటి హుస్సేన్, షేక్ షావుద్దీన్ తదితరులు వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు..

## జిల్లా స్థాయి కబడ్డీ సీనియర్ పురుషులు, స్త్రీల ఎంపికలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 15: స్టేషన్ ఘనాపూర్ పట్టణంలోని శ్రీవాణి గురుకుల విద్యాలయంలో ఈ నెల 18 (గురువారం)న ఉదయం 11 గంటలకు జిల్లా స్థాయి కబడ్డీ సీనియర్ పురుషులతో పాటు స్త్రీల ఎంపికలు జరుగుతాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి, అద్యక్షుడు వై.కుమార్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఎంపికయిన కబడ్డీ సీనియర్ పురుషులు, స్త్రీలు ఈ నెల 25 నుండి 28 వరకు కరీంనగర్ జిల్లాలో జరిగే 72వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పురుషులు 85 కిలోలు, స్త్రీలు 75 కిలోల బరువు మాత్రమే ఉండాలని అన్నారు. ఇతర వివరాలకు 8328211430, 9010255898 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## హమాలీలను కలిసి ఓట్లను అభ్యర్థించిన స్వతంత్ర అభ్యర్థి మెహరాజ్..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 15/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న

షేక్ మెహరాజ్ (రోబో) సోమవారం తల్లాడలో హమాలీలను కలిసి ఓట్లను అభ్యర్థించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. తాను ప్రచారంలో దూసుకుపోతుంటే జాతీయ, రాష్ట్ర పార్టీలు ఓర్వలేక పోతున్నాయని, నా గెలుపును ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎవరెల్లి కుట్రలు, కుతంత్రాలు పన్నిన గెలుపు నాదేనన్నారు. ఐదు ఆరు నెలల నుండి సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని చెప్పానని, రెండు రోజుల్లో గెలిచి విజయం సాధిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ ప్రజలు ఉన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తం..పోలీస్ కమిషనర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 15( అక్షరంన్యూస్)

ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై రూపొందించిన అవగాహన పోస్టర్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోస్టర్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆటోల ద్వారా మైక్ ల ద్వారా మాల్స్, రైల్వే స్టేషన్స్ బస్టాండ్, రద్దీ ప్రాంతాలలో సైబర్ నేరాలపై ప్రచారం చేస్తున్నట్లు తెలిపారుప్రజలకు అర్థమయ్యేలా రూపొందించిన సైబర్ నేరాల పోస్టర్లకు అన్ని రద్దీ ప్రాంతాలలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రధనంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిదంగా నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్లు, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని, వాట్సాప్. టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ.. మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి మోసపురిత ఆఫర్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మోసగాళ్లు పెద్ద కంపెనీ %ఖూా% వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వెబ్ సైట్ లు సృష్టిస్తారు. ఆ లింక్ లేదా ఫారమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్ వివరాలు, %ూఖుస్త్రుఖుతీ, ాూచీ% లేదా %ఖూ×% ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసేసి మాయం అవుతారు.కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికేట్లు లేదా రసీదులు కూడా పంపి మోసం చేస్తారు.సోషల్ మీడియా, వ్యక్తిగత మెసేజ్ ల ద్వారా వచ్చిన ఆఫర్లను నమ్మవద్దని,ఎవరైనా ముందుగా "అడ్వాన్స్ పేమెంట్" లేదా "రిజిస్ట్రేషన్ ఫీజు" అడిగితే డబ్బు పంపవద్దని సూచించారు. తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తాయని సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు లేదా టెలిగ్రామ్ ఛానెల్ ల ద్వారా "రోజుకు వేలల్లో లాభం", "100% రిటర్న్" అంటూ ప్రకటనలు చేస్తారు. మొదట యాప్ లేదా వెబ్ సైట్లో రిజిస్టర్ చేయమని చెబుతారని, చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారని అన్నారు. ఆ తరువాత పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహిస్తారు. విత్ డ్రా చేయాలంటే "ట్యాక్స్", "సర్వీస్ చార్జ్" పేరుతో డబ్బు అడుగుతారు. చివరికి వెబ్ సైట్ లేదా యాప్ యాక్సెస్ నిలిపివేసి, డబ్బుతో మాయమవుతారని అన్నారు. ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పిర్యాదు చేయండి.

### ఆశీర్వదించి ఓటెయ్యండి గ్రామాన్ని

# అభివృద్ధి చేసి చూపిస్తా సర్పంచ్ అభ్యర్థి సాతూరి అనిల్




ఓదెల పెద్దపల్లి డిసెంబర్ 15(అక్షరం న్యూస్)

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కొలనూరు గ్రామపంచాయతీ లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బహుజన బహుజన నాయకులు సాతూరి అనిల్ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు ఇంటింటికి ప్రచారం చేస్తూ తమను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని భరోసా కల్పిస్తున్నారు ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూకోలనూర్ గ్రామ ఓటరు మహాశ్రేయులు సర్పంచ్ అభ్యర్థిగా అనిల్ సాత్తురి మొదటి గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారి మెజరిటితో గెలిపించగలరని కోలనూర్ గ్రామ ప్రజలు ఓటేసి గెలిపించాలని అన్నారునేను ఒకనిరుపేద బిడ్డగా, చదువుకున్న యువకునిగా , నిరంతరం ప్రజల్లోఉంటూ, నిజాయితిగా నికర్సగా ప్రజసమస్యలపై పోరాడేవ్యక్తిగా, ప్రశ్నించేగోంతుగా, గ్రామఅభివృద్ధియే లక్ష్యంగా కోలనూర్ సర్పంచ్ అభ్యర్థిగా మీముందుకు వచ్చినాను, అని అన్నారు ఈఎన్నికల్లో నేను మీఅశీర్వాదలతో మీఅమూల్యమైన ఓటువేసి గెలిపిస్తారని వెడుకోంటున్నాను,బలంగా నమ్ముతున్నాను,నాప్రత్యర్థులు ఈఎన్నికల్లో వాళ్ళు ఓడుపోతున్నమనే భయంతో వారి అర్థికఅధికార బలన్ని ఉపయెగించి నాపై అసత్య ప్రచారాలను, అరోపణలను సృష్టించే ప్రయత్నాలు చెస్తూ, ప్రజలను తాత్కలిక అనందాలకు,తాయిలలకు విపరితమైన డబ్బుమద్యం అన్ని రకల ప్రలోభాలకు గురిచెసే అవకాశాలు కనిపిస్తున్న సందర్బంగా గ్రామప్రజలు తప్పకుండ సత్యాన్ని గ్రహించి అనిల్ సాత్తురి అనే నన్ను మెదటి గుర్తుగా ఉన్నా ఉంగరం గుర్తుపై ఓటు వెసి నన్ను భారి మేజరిటితో గెలిపించగలరు, నేనుగెలిస్తే గ్రామనికి ఎమీచెస్తానో ఒక మ్యానిఫెస్టో రూపంలో ప్రజల ముందుపెట్టినాను, ఒకవేళ నేను గెలిచిన తరువాత నేనుపని చెస్తున్నాన లేద అనిప్రజల ముందుకు రెండున్నర సంవత్సరాల తరువత వచ్చి నేనుగ్రామన్ని చెప్పిన విధంగా పని చెస్తున్నన లేదా అని ప్రజలను అడిగి గ్రామఅభివృద్ధి చెస్తున్న అంటే సర్పంచ్ పదవి కోనసాగిస్తా, పనిచెస్తాలేవు అంటే నాపదవికి రాజీనామ చెస్తానాని అంతకరణశుద్ధితో హామీ ఇస్తున్నాను,ఈఎన్నీకల్లో పోటిచెసే అభ్యర్థులు ప్రజలను తాత్కలిక అనందాలకు, తాయిలాలకు( మద్యానికి, డబ్బులకి) , అన్నిరకల ప్రలోభాలకు గురిచెస్తారు, వాళు ళ్ళ ఇలా చెస్తున్నారు అంటే తిరిగిగ్రామన్ని దోచుకోవడమే తప్ప గ్రామఅభివృద్ధి అనే అలోచనే ఉండదు, కావున గ్రామప్రజలు మనంవేసే ఓటు రాబోయే ఐదేండ్ల గ్రామఅభివృద్ధి మనపిల్లల భవిష్యత్ అని దయచెసి అలోచించి ఓటువేయండి దయచెసి గ్రామప్రజలందరు మెదటి గుర్తు ఉంగరంగుర్తుపై ఓటువెసి అనిల్ సాత్తురి అనేనన్ను బారిమెజార్టీతో గెలిపించాలని కొలనూరు గ్రామ ప్రజలను కోరారు.



## రఘునాథపల్లి ఉప సర్పంచ్‌గా ద్యావర యాకయ్య



జనగామ జిల్లా /రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) డిసెంబర్ 15: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో సోమవారం జరిగిన ఉప సర్పంచ్ ఎన్నిక కార్యక్రమంలో భాగంగారఘునాథపల్లి గ్రామ 4వార్డు సభ్యుడు ద్యావర యాకయ్యను ఉప సర్పంచ్ గా వార్డు సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈసందర్భంగా ఉప సర్పంచ్ యాకయ్య మాట్లాడుతూ తన ఎన్నిక కొరకు సహకరించిన రఘునాథపల్లి వార్డు సభ్యులకు,పార్టీ నాయకులకు అయన హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.త్వరలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి అయన ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి కోసం త్వరలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకో నున్నట్లు అయన తెలిపారు

## ఎమ్మెల్యే కడియంను కలిసిన కన్నాయపల్లి గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 15:

ఇటీవల గ్రామపంచాయితీఎన్నికల్లో కన్నాయపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన లోనే అంజమ్మ స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి ప్రదాత మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు లోనె శ్రావణ్ కుమార్ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందించా రు ఈసందర్భంగా నూతన సర్పంచ్, వార్డు సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. గ్రామ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన జిఎం



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 15 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలోని ఆర్జి -3 డివిజన్లోని ప్రభావిత గ్రామాల నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులను సోమవారం ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు

శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ప్రజాభిప్రాయ సేకరణకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.పరిసర ప్రాంత గ్రామ సర్పంచులు వనిత సాయికుమార్, చిందం మహేష్, పల్లె ప్రతిమ పివి రావు,కొనడావేనా రజిత సుధాకర్ యాదవ్, వనం రామచంద్ర రావు, భాగ్యలక్ష్మి కొమురయ్య, సురేష్ , ఎస్ఓటుజిఎం యం.రామ్మోహన్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, అధికారులు బి.వి.సత్యనారాయణ, బి.టి. మురళీకృష్ణ, సుదర్శనం, ఐలయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు

## ప్రజాభిప్రాయ సేకరణకు సహకరించండి

- ఆర్జి-3 జి ఎం నరేంద్ర సుధాకర్ రావు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 15 అక్షరం న్యూస్:

ప్రజాభిప్రాయ సేకరణకు పరిసర ప్రాంతాల ప్రజలు సహకరించాలని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు.సోమవారం జిఎం కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడ్డ పరిసర ప్రాంతాల గ్రామ సర్పంచులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19న స్థానిక జేఎన్టీయూహెచ్ మంథని కళాశాల క్రీడా మైదానం నందు రామగుండం కోల్ మైన్ పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నామని, కావున పరిసర ప్రాంత ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో పరిసర ప్రాంత గ్రామ సర్పంచులు వనిత సాయికుమార్, చిందం మహేష్, పల్లె ప్రతిమ పివి రావు, రజిత సుధాకర్, వనం రామచంద్ర రావు, భాగ్యలక్ష్మి కొమురయ్య, సురేష్ , ఎస్ఓటుజిఎం యం.రామ్మోహన్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, అధికారులు బి.వి.సత్యనారాయణ, బి.టి. మురళీకృష్ణ, సుదర్శనం, ఐలయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సీనియర్ సిటిజన్‌లు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల
- సీనియర్ సిటిజన్ ల లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా జడ్జి



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-15 అక్షరం న్యూస్‌బీ

లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సీనియర్ సిటిజన్ లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.సోమవారం లిజిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ,లి జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ పెద్దపల్లి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రతి సోమవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ప్యానల్ న్యాయవాదులు ఎస్.అశోక్ కుమార్, లీగల్ వాలంటరీ ఎస్.మల్లేష్ అందుబాటులో ఉంటారని, పిల్లలతో సమస్యలు ఎదుర్కొంటున్న వృద్ధ తల్లిదండ్రులు ఇక్కడ తమ ఫిర్యాదులు నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత, న్యాయ సేవ ప్రాధిక సంస్థ అధికారులు శేఖర్, అశోక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన

## ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ...

- ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న ... బోడ మౌనిక
- గూడూరు తండాలో చివరి రోజున విస్తృత ప్రచారం..
- గ్రామాన్ని మరింత అభివృద్ధి పదములోకి నడిపిస్తా...బోడ మౌనిక.

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ 15 (అక్షరంన్యూస్)



తల్లాడ మండలం వెంగన్నపాలెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఎం, ఎమ్మార్పీఎస్, బిజెపి మిత్రపక్షాల బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా శ్రీమతి బోడ మౌనిక ఉంగరం గుర్తుపై పోటీ చేస్తున్నారు. సోమవారం ప్రచార భాగంలో గూడూరు, తండాలో ప్రతి ఇంటింటికి వెళుతూ మీరు నన్ను ఆశీర్వదిస్తే మన గ్రామానికి సేవ చేసుకుంటాను, ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి మీ ఇంటి ఆడబిడ్డగా గెలిపించాలని కోరారు. సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను



అన్నారు. గ్రామంలో నిరుపేదలు ఎవరైతే ఉన్నారో వారికి ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్కు అర్హులైన వారందరికీ వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలను అమలు చేసినట్టు ఆయన గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్లు కరెంట్ ఉచితం,రైతులకు రైతు బరోస%-% రైతు భీమా పథకాలు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం,వరి ధాన్యానికి క్వింటాలుకు 500



రూపాయల బోనస్ వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందుతోందని అందువలన మీ గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపేందుకు కట్టుబడి ఉన్నామని, అందుకోసం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి బోడ మౌనిక ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ నాయకులు, అనుమోలు బుద్ధిసాగర్,నున్న రామకృష్ణ, దూదిపాల శ్రీనివాసరావు, మండేటి సూరయ్య, దీవెల్ల



వెంకటేశ్వరరావు, తొండపు మధుసూదన్ రావు, బోడ శ్రీను, బోడ బాలకృష్ణ, పగడాల ప్రసాదు, బాలకృష్ణ, డివిఆర్, ఎక్కిరాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి





- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు
- స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామాలలో విస్తృత ప్రచారం.

భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / డిసెంబర్ 15/అక్షరం న్యూస్ -

కొత్తగూడెం నియోజకవర్గం, సుజాతనగర్ మండలం, గరీబ్ పేట, సీతంపేటబంజర, సీతంపేట, రాఘవాపురం, పాతఅంజనాపురం గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పిలుపునిచ్చారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసినట్టు ఆయన గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు కరెంట్ ఉచితం, రైతులకు రైతు బరోస%-% రైతు భీమా పథకాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందుతోందని అందువలన మీ గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపేందుకు కట్టుబడి ఉన్నామని, అందుకోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ ,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే. వీరహనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు.చిన్ని, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లింగం.పిచ్చిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు అబీద్, గురిజాల.కోటి మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రంగంపల్లి లోని వీ-హబ్ నూతన భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-15 అక్షరం న్యూస్‌బీ

వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి నూతన వీ-హబ్ లో సిసి కేమేరాలు, ఏసీ లను త్వరగా ఫిక్స్ చేసి 3 రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేలా వీ-హబ్ భవనాన్ని నిర్మిస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో మహిళలకు చాలా మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐతోనే గ్రామీణాభివృద్ధి, సమస్యల పరిస్కారం...

- అభివృద్ధి చేశా..మరింత అభివృద్ధికి ప్రోత్సహించండి.
- మంజూరైన నిధులు వారి వ్యక్తిగత సొత్తుకాదు...
- రాజకీయ పరిపక్వత లేని వారి మాటలు హాస్యాస్పదం.
- లక్ష్మీదేవిపల్లి మండలంలో కూనంనేని విస్తృత పర్యటన.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం /లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 15 /అక్షరం న్యూస్ - : కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులతోని గ్రామీణాభివృద్ధి, సమస్యల పరిస్కారం సాధ్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని అశోక్ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, సీతారాంపురం, వేపలగడ్డ, లాలుతండా, రేగళ్ల, గ్రామపంచాయతీలో అయన విస్తృతంగా పర్యటించారు. గ్రామ సెంటర్లలో జరిగిన సమావేశాల్లో అయన మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ప్రజా సమస్యలను ముందస్తుగానే గుర్తించి పరిష్కరించామని, ప్రధానంగా వివిధ పథకాల్లో రోడ్లు, డ్రైన్లు, అంగన్వాడీ, పంచాయతీల భవనాలు నిర్మాణాలు పూర్తిచేశామని, మరికొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారులకు అందించామన్నారు. ఓట్లకోసం కొందరు వ్యక్తులు ప్రజలను తప్పుదోవపట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, వీరి మాటల్లో రాజకీయ పరిపక్వత లేదన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి నిధులు వారి వ్యక్తిగత సొత్తుకాదని, తమ ఇంటి ఖజానానుంచి నిధులు మంజూరు చేయలేదని గుర్తుంచుకోవాలన్నారు. రెండో దఫా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు సిపిఐని ఆదరించారని, ఇది నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలుకు నిదర్శనమని, మూడో దఫాలో లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల్లో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, సపావట్ రవి, పరుపర్తి, రాజు, కంటెం సత్యనారాయణ, శేఖర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609